రమేశ్ అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఆర్మీ జవాన్ అంత్యక్రియలు పూర్తి

ఖానాపురం, డిసెంబర్ 14: అనారోగ్యంతో ఛత్తీస్‌గఢ్‌లో మృతి చెందిన కోమటిపల్లితండాకు చెందిన ఆర్మీ జవాన్ గుగులోత్ రమేశ్ అంత్యక్రియలను శనివారం అధికార లాంఛనాలతో నిర్వహించారు. వందలాది మంది యువకులు అంత్యక్రియల్లో పాల్గొని దారి పొడవున భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఆర్మీ జవాన్ భౌతికకాయాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్మీ జవాన్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. పెద్ది వెంట మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్ రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, జీ బాలూనాయక్, భూక్యా వెంకన్న ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పెద్ది పరామర్శ

దుగ్గొండి: మండలంలో వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. చంద్రయ్యపల్లిలో గైని సమ్మక్క, దుగ్గొండిలో కామిశెట్టి నర్సమ్మ, వెంకటాపురంలో హింగె శోభన్, మునుకుంట్ల ఐలమ్మ, గోర్కటి సమ్మయ్య, గోర్కటి రమేశ్, గోర్కటి హనుమంత్ వివిధ కారణాలతో మరణించగా, వారి కుటుంబాలను పెద్ది పరామర్శించారు. పెద్ది వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నియోజకవర్గ యూత్ కన్వీనర్ ఎస్ రాజ్‌కుమార్, సీనియర్ నాయకులు కాట్ల భద్రయ్య, మాజీ ఎంపీటీసీ కొల్లూరి మోహన్‌రావు, జంగిలి రవి, ఏడాకులు ఉమమహేశ్వర్‌రెడ్డి, ఊరటి రవి, పార్టీ గ్రామ అధ్యక్షుడు కందిపల్లి శంకర్, గోర్కటి రాజ్‌కుమార్, రఘుపతి, సాంబయ్య ఉన్నారు.

సివిల్ సప్లయ్ గోదాం తరలించొద్దు

సివిల్ సప్లయ్ డీఎం సంధ్యారాణికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్టీయూ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు

నర్సంపేట, డిసెంబర్ 14: నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో ఉన్న సివిల్ సప్లయ్ గోదామును తరలించొద్దని బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజ్, హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. ఈ మేరకు శనివారం బీఆర్టీయూ, ఏఐటీయూసీ కార్మిక సంఘాల అనుబంధ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో సివిల్ సప్లయ్ డీఎం సంధ్యారాణికి కలిసి వినతిపత్రం అందజేశారు. సివిల్ సప్లయ్ గోదాంపై ఆధారపడి సుమారు 300 మంది కార్మికులు జీవనోపాధి పొందుతున్నారని వారు అన్నారు. దీన్ని తరలిస్తే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోదాం తరలింపు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, ప్లాస్టిక్ సంచులను నిషేధించి 40 కిలోల గన్నీ సంచులను సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో వడిచర్ల శ్రీనివాస్, గాండ్ల రాములు, ఎడ్ల నాగులు, యార చంద్రమౌళి, ఎర్ర రమేశ్, ఎలేందర్ పాల్గొన్నారు.

కొండెక్కిన కోడిగుడ్డు

ఒక్కో గుడ్డు ధర రూ. 8



కరీమాబాద్, డిసెంబర్ 14: కోడిగుడ్ల ధరలు భారీగా పెరిగాయి. ప్రస్తుతం హోల్ సేల్ మార్కెట్‌లో ఒక్కో గుడ్డు ధర రూ. 6.50 నుంచి రూ. 6.90 పలుకుతున్నది. ఇక రిటేల్ వ్యాపారులు రూ. 7 నుంచి రూ. 8 వరకు విక్రయిస్తున్నారు. గతంలో కరోనా సమయంలో భారీగా పెరిగిన కోడిగుడ్డు ధర క్రమం తగ్గుతూ వచ్చింది. కరోనా తగ్గు ముఖం పట్టిన తర్వాత ఇంతస్థాయిలో కోడిగుడ్డు ధర పెరగడం ఇదే మొదటిసారని వ్యాపారులు అంటున్నారు. మక్కల ధర పెరగడం, చలికాలం కావడంలో ధరలు భారీగా పెరిగాయని, దీంతోపాటు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి పెరగడం కూడా కారణంగా చెబుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All

CHANGE OF NAME

★I, FASAHATH MIRZA F/o MIRZA RUMAYSA FATHIMA, R/o: 1-8-376, BALASAMUDRAM COLONY, HANUMAKONDA DESTRICT, 506001, WE HAVE CHANGED OUR DAUGHTER NAME as RUMAYSA FATHIMA
NTW-7706

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

RENT

★3 Floors building for Rent, Each Floor has 3600sft. Ground Floor for Parking Place available, Opp: ASM Degree & PG Womens College, Fort Road, Warangal. M: 9849987808/8309884828
NTW-17386

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఇవేం రోడ్లు?

- అంపూర్తి స్మార్ట్‌రోడ్లపై నరక ప్రయాణం
- ఇబ్బందులు పడుతున్న నగర ప్రజలు

కరీమాబాద్ ప్రాంతంలో ప్రమాదకరంగా ఉన్న కాలనీ రోడ్లు

కరీమాబాద్, డిసెంబర్ 14: రోడ్ల ఎగుడుదిగుడులతో వెన్నుపూసాలు కదులుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. వరంగల్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలో ఇటీవల స్మార్ట్‌రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. దీంతో కరీమాబాద్ ప్రధాన రహదారి ఎత్తు పెరిగింది. మెయిన్ రోడ్డు నుంచి కాలనీలకు వెళ్లే రోడ్లన్నీ వంపునకు గురయ్యాయి. రోడ్డు నిర్మాణ సమయంలో కాలనీల రహదారులకు అనుసంధానం చేస్తూ సరిచేయకపోవడంతో ఎగుడుదిగుడుగా తయారయ్యాయి. దీంతో కాలనీల ప్రజలే రోడ్డుపై మట్టి పోసుకొని సరిచేసుకున్నారు. రోడ్లు సమానంగా లేకపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దీనికితోడు దసరారోడ్డు, సాకరాశికుంట రోడ్డు అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ప్రధాన రహదారి నుంచి కాలనీలకు వెళ్లే రోడ్లను సరిచేయడంతోపాటు గుంతలను పూడ్చాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కొత్త కామన్ డైట్ మెనూ ప్రారంభం

కరీమాబాద్: విద్యార్థికి అన్నం తినిపిస్తున్న కలెక్టర్

నర్సంపేట/నెక్కొండ/నల్లబెల్లి/చెన్నారావుపేట/కరీమాబాద్/దుగ్గొండి/ఖానాపురం/వర్ధన్నపేట/సంగెం/వరంగల్‌చౌరస్తా/గీసుగొండ/పర్వతగిరి, డిసెంబర్ 14: జిల్లావ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో శనివారం కొత్త కామన్ డైట్ మెనూను ప్రారంభించారు. ఇందులో భాగంగా నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్డులో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కామన్ మెనూను ప్రారంభించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. నెక్కొండలోని పోస్టుమెట్రిక్ బాలుర, బాలికల, ఎస్టీ హాస్టల్‌ను డీఏవో కె.అనురాధ, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ వెంకటరమణ, డీపీవో కల్పన, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ సందర్శించారు. వంట సామగ్రి, భోజనం నాణ్యత, పరిసరాల శుభ్రతను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులకు యూనిఫాం డైట్ ప్లాన్‌పై అవగాహన కల్పించారు. తర్వాత అధికారులందరూ తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. నల్లబెల్లి మండలంలోని మూడుచెక్కలపల్లె గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో న్యూ కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి గోవిందరాజన్ ప్రారంభించారు. చెన్నారావుపేటలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో డైట్ మెనూను మండల ప్రత్యేకాధికారి బాలకృష్ణ ప్రారంభించారు. దుగ్గొండి మండలం గిర్నిబావిలోని జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల, మండలకేంద్రంలోని బీసీ హాస్టల్‌లో కొత్త యూనిఫాం డైట్ ప్రోగ్రాంను మైనింగ్ అండ్ జియాలజీ ఏడీ రవిశంకరర్ ప్రారంభించారు. వరంగల్ ఉర్సుగుట్ట వద్ద ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన కామన్ డైట్‌ను కలెక్టర్ సత్య శారద ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అలాగే, వరంగల్ 42వ డివిజన్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కార్యక్రమాన్ని మేయర్ గుండు సుధారాణి ప్రారంభించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఖానాపురం మండలంలోని అశోక్‌నగర్ సైనిక్ స్కూల్‌లో కామన్ డైట్ ప్రోగ్రాంను డీఆర్‌డీఏ పీడీ కౌసల్యాదేవి ప్రారంభించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. వర్ధన్నపేటలోని సంక్షేమ వసతి గృహాల్లో కామన్ డైట్ మెనూను తహసీల్దార్ విజయ్‌సాగర్, మున్సిపల్ కమిషనర్ ఇ.సుధీర్‌కుమార్ ప్రారంభించారు. సంగెంలోని ఎస్టీ హాస్టల్‌లో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కాగా, హాస్టల్‌లో 20 ఏళ్లుగా కాంటిజెన్సీ వర్కర్లుగా పని చేస్తున్న దౌడ శంకరయ్య, బక్కయ్య తమకు ఐదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని కుడా చైర్మన్‌కు మొరపెట్టుకున్నారు. వరంగల్ యాకుబ్‌పురలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను ఎన్‌పీడీసీల్ ఎస్ఈ మధుసూదన్ బృందం తనిఖీ చేసింది. మెనూను 40 శాతం వరకు పెంచుతూ ప్రభుత్వం నూతన మెనూను అమలు చేస్తున్నదన్నారు. గీసుగొండ ప్రభుత్వ బీసీ బాలుర హాస్టల్‌లో కామన్ మెనూ మామునూరు ఏసీపీ తిరుపతి ప్రారంభించారు. పర్వతగిరి మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో కామన్ మెనూను ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పర్వతగిరిలోని ఎస్టీ బాలుర రెసిడెన్షియల్ స్కూల్‌లో జడ్పీ సీఈవో రాంరెడ్డి ప్రారంభించారు.

నెక్కొండలో బాలుర పోస్టుమెట్రిక్ హాస్టల్‌లో భోజనం చేస్తున్న డీఏవో అనురాధ, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్

పెళ్లింట విషాదం

గుండెపోటుతో వరుడి తల్లి మృతి

రజిని(ఫైల్)

కాశీబుగ్గ, డిసెంబర్ 14: కాశీబుగ్గలో పెళ్లింట్లో విషాదం నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. కాశీబుగ్గ మార్కెట్ రోడ్డులో గుర్రపు రజిని, సమ్మయ్య దంపతులు నివాసముంటున్నారు. రజిని గృహిణి కాగా, సమ్మయ్య ప్రభుత్వ ఉపాధ్యాయుడు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు సుకీర్త్ పెళ్లి ఆదివారం ఉదయం గుంటూరు జిల్లాలో జరగనుంది. ఈ క్రమంలో శనివారం ఉదయం గుంటూరుకు వెళ్లేందుకు అందరూ సిద్ధమవుతున్న తరుణంలో వరుడి తల్లి రజిని(48) ఒక్కసారిగా గుండెపోటుతో మరణించింది. ఓ వైపు బంధువులు, కుటుంబ సభ్యులతో కళకళలాడుతున్న ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

పీఈటీ మృతదేహాన్ని సైనిక్‌స్కూల్‌కు తరలించేందుకు యత్నం

ఖానాపురం, డిసెంబర్ 14: సైనిక్‌స్కూల్ అధికారుల తప్పిదం వల్లే పీఈటీ గుగులోత్ వీరన్న వరంగల్ రైల్వేస్టేషన్‌లో గురువారం రైలు కింద పడి మృతి చెందాడని బంధువులు ఆరోపించారు. శుక్రవారం మృతదేహానికి పోస్ట్‌మార్టం పూర్తి చేసిన తర్వాత సైనిక్‌స్కూల్‌కు తీసుకెళ్లి నిరసన చేపట్టేందుకు అతడి బంధువులు యత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు నర్సంపేట నుంచి అశోక్‌నగర్ వెళ్లే దారిలో, అదేవిధంగా ఖానాపురం నుంచి అశోక్‌నగర్‌కు వెళ్లే దారిలో వాహనాలతో పహరా కాశారు. ఈ క్రమంలో ఖానాపురం మీదుగా సైనిక్‌స్కూల్‌కు మృతదేహాన్ని తరలిస్తుండగా ఖానాపురం శివారులో పోలీసులు అడ్డుకుని, మృతదేహాన్ని అతడి స్వస్థలమైన కురవి మండలం చోక్లాతండాకు తరలించారు. మృతుడి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

'ఫిర్యాదుల పెట్టె'కు అనూహ్య స్పందన

ఫిర్యాదులను తీస్తున్న తహసీల్దార్ కృష్ణ

నల్లబెల్లి, డిసెంబర్ 14: ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలకు మంచి స్పందన వస్తున్నది. పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్ జిల్లావ్యాప్తంగా అన్ని హాస్టళ్లు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో ఫిర్యాదు బాక్స్‌లు ఏర్పాటు చేయించారు. మండలాల వారీగా తహసీల్దార్లకు ఫిర్యాదుల బాక్స్‌ల నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. శనివారం తహసీల్దార్ ముప్పు కృష్ణ కేజీబీవీ, బీసీ హాస్టల్, మూడుచెక్కలపల్లె గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలోని ఫిర్యాదు బాక్స్‌లను ఓపెన్ చేశారు. కేజీబీవీలో ఐదు, గిరిజన బాలికల పాఠశాలలో 20 ఫిర్యాదులు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ ఫిర్యాదులను కలెక్టర్‌కు చేరవేయనున్నట్లు ఆయన చెప్పారు.

మార్కెట్ సమస్యలు పరిష్కరించాలి

కాశీబుగ్గ, డిసెంబర్ 14: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు శనివారం మెయిల్‌తోపాటు కొరియర్ ద్వారా వినతిపత్రం పంపించారు. మార్కెట్‌లో వైఫై పని చేయకపోవడం, తగినన్ని వేమెంట్ ఇంటిగ్రేషన్ మిషన్లు, యార్డుల్లో సీసీ కెమెరాలు లేకపోవడంతో రైతుల సరుకులు చోరీకి గురవుతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే, యార్డుల్లో పారిశుధ్య పనులు అసంపూర్తిగా ఉన్నాయని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణంలో జాప్యం చేస్తుండడం వల్ల చాలా మంది కార్మికులు ఉపాధి కోల్పోయారని తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలి మృతి

పర్వతగిరి, డిసెంబర్ 14: అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి చెందిన ఘటన పెద్దతండాలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. తండాకు చెందిన భూక్యా గమ్మి(55)కి తన కోడలు మంజుల ఈ నెల 3న కూల్‌డ్రింక్ ఇచ్చింది. తాగిన కొద్దిసేపటికే గమ్మి అస్వస్థతకు గురైంది. వెంటనే తొర్రూరుకు, అక్కడి నుంచి వరంగల్‌లోని సంరక్షకు, తర్వాత ఈ నెల 13న ఎంజీఎం దవాఖానకు తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. గమ్మి కుమారుడు దేవేందర్ తన భార్య మంజులపై అనుమానం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

వృత్తి విద్యా కోర్సులతో ఉపాధి అవకాశాలు

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఐఈవో శ్రీధర్‌సుమన్

నెక్కొండ, డిసెంబర్ 14: వృత్తి విద్యా కోర్సులతో తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీధర్ సుమన్ అన్నారు. నెక్కొండలోని శ్రీవికాస్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. అంతే కాకుండా మండలకేంద్రంలోని పార్థ నర్సింగ్‌హోం, లావణ్య ప్రాథమిక చికిత్సాలయం, రోహిణి నర్సింగ్ హోమ్, అమ్మ ఆసుపత్రుల్లో వైద్య విభాగంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. వైద్య రంగంలో శిక్షణ పొందిన విద్యార్థులు తక్షణం ఉపాధి అవకాశాలు పొందవచ్చన్నారు. అత్యవసర సమయంలో రోగికి కావాల్సిన ప్రథమ చికిత్సపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. తనిఖీల్లో కళాశాల ప్రిన్సిపాల్ తాటిపర్తి అంజన్‌రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రెంటాల ఆనందరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మధుకర్‌రెడ్డి, డైరెక్టర్ నాగరాజు, వైద్యులు రమణారెడ్డి, పార్థు, రమేశ్, అశోక్, అధ్యాపకులు బానోత్ రాము, అశోక్, నజీమ, హరిభూషన్ పాల్గొన్నారు.

'హక్కులను హరిస్తున్న కేంద్ర సర్కార్'

నినాదాలు చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

వరంగల్‌చౌరస్తా, డిసెంబర్ 14: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నదని ఏఐసీటీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నర్రా ప్రతాప్ ధ్వజమెత్తారు. ఓంకార్ భవన్‌లో అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం రాయినేని ఐలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చివేసి కార్మికుల శ్రమ దోపిడీ విధానాలకు అనుకూలంగా అడుగులు వేస్తున్నదని ఆరోపించారు. ఉత్పత్తి ఖర్చులను భారీగా పెంచి వ్యవసాయాన్ని దివాలా స్థితికి తీసుకొచ్చిందన్నారు. ఈ నెల 16న కలెక్టరేట్ల ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వరంగల్ నగర నాయకులు ఐతం నగేశ్, ఎగ్గెని మల్లికార్జున్, నర్సయ్య, నలివెల రవి పాల్గొన్నారు.

పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి

మాట్లాడుతున్న నల్లబెల్లి రాజు

నర్సంపేట, డిసెంబర్ 14: గర్భిణులు, బాలింతలు, పిల్లలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ జిల్లా కో ఆర్డినేటర్ నల్లబెల్లి రాజు అన్నారు. నర్సంపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని నర్సంపేట-4 అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఏఎల్ఎంఎస్‌సీ కమిటీ సమావేశం నిర్వహించారు. మన పెరటి తోటలో సీజనల్‌గా లభించే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ టీచర్ నల్లా భారతిరెడ్డి, ఏఎల్ఎంఎస్‌సీ సభ్యులు భాగ్య, చార్ల మౌనిక, సునీత, ఉష, స్వర్ణలత, స్వాతి, శిరీష, మంజుల, లావణ్య, నాగజ్యోతి, పూజిత పాల్గొన్నారు.

104 పశువులకు చికిత్స

పర్వతగిరి, డిసెంబర్ 14: మండలంలోని చెరువుకొమ్ము తండాలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం పశువైద్య శిబిరం నిర్వహించి 104 పశువులకు వైద్య సేవలు అందించారు. పశువైద్యాధికారి రాజు, గోపాలమిత్ర సూపర్‌వైజర్లు రఘువీర్, గోపాలమిత్రలు లక్ష్మణ్, కుమారస్వామి, పీ వెంకటేశ్వర్లు, టీ ఉపేందర్ పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు

ఖిలావరంగల్, డిసెంబర్ 14: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణిని పాలనా పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు.

రేపు కలెక్టరేట్ ఎదుట ధర్నా

ఖిలావరంగల్, డిసెంబర్ 14: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎంసీపీఐ(యూ), ఏఐసీటీయూ ఆధ్వర్యంలో రేపు రాష్ట్రంలోని కలెక్టరేట్ల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ఒక ప్రకటనలో తెలిపారు.

132 సారి రక్తదానం చేస్తున్న తోట రాజేశ్వర్‌రావు

ఎంజీఎంలో రక్తదాన శిబిరం

వరంగల్‌చౌరస్తా, డిసెంబర్ 14: ఎంజీఎం హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో తోట రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పది యూనిట్ల రక్తాన్ని సేకరించారు. తోట రాజేశ్వర్‌రావు 132వ సారి రక్తదానం చేశారు. రక్తదానంపై అపోహలు వద్దని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయొచ్చని ఆయన సూచించారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి ఆశాదేవి, రక్త దాతలు పాల్గొన్నారు.

బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

నేడు వైభవలక్ష్మి షాపింగ్‌మాల్ ప్రారంభం

గిర్మాజీపేట, డిసెంబర్ 14: వరంగల్‌చౌరస్తాలోని జేపీఎన్ రోడ్‌లో ఏర్పాటు చేసిన వైభవలక్ష్మి షాపింగ్‌మాల్‌ను ఆదివారం ఉదయం 11.19 గంటలకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు డైరెక్టర్ ప్రదీప్‌కుమార్ బజాజ్ తెలిపారు. కార్యక్రమానికి మంత్రులు కొండా సురేఖ, సీతక్క, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్, కడియం శ్రీహరి, నాగరాజు, దొంతి మాధవరెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి తదితరులు హాజరు కానున్నట్లు చెప్పారు. సిల్క్స్, టెక్స్‌టైల్స్, మెన్స్, ఉమెన్స్, ఎత్నిక్స్, కిడ్స్‌వేర్‌ను ప్రత్యేక డిస్కౌంట్లతో తక్కువ ధరకే అందిస్తున్నామని చెప్పారు. రూ. 10 వేల కొనుగోలుపై బంగారు నాణెం అందిస్తున్నామన్నారు. ప్రత్యేకంగా స్టూడెంట్స్ కోసం 10 శాతం డిస్కౌంట్ అందిస్తున్నామని వివరించారు. రూ. 99 నుంచి రూ. 3 లక్షల విలువ గల చీరెలు అందుబాటులో ఉన్నాయని డైరెక్టర్లు వర్రి లలిత్, ప్రదీప్‌కుమార్ బజాజ్, సూరజ్, పల్లం రిషిత వెల్లడించారు. అనంతరం బ్రోచర్లను ఆవిష్కరించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బోయినపల్లి, నన్నపునేని

బాధిత కుటుంబానికి బోయినపల్లి పరామర్శ

గిర్మాజీపేట, డిసెంబర్ 14: మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమికి రమేశ్‌బాబు సోదరుడు సురేశ్‌బాబు ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ శనివారం మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో కలిసి గిర్మాజీపేటలోని సురేశ్‌బాబు ఇంటికి వెళ్లారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో రమేశ్‌బాబు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నిరుపేదలకు 'కల్యాణలక్ష్మి' వరం

నర్సంపేట, డిసెంబర్ 14: కల్యాణలక్ష్మి పథకం నిరు